

# తపాలా బంట్రోతు అబ్దుల్ ఖాదర్

కిందటేడు బెర్నార్డ్ షా మా ఊరికి వచ్చినప్పుడు "ఈ ఊర్లో చూడదగ్గవి ఏమైనా ఉన్నాయా?" అని అడిగాడు.

"నవాబుకోట, మహల్, నూర్జాడే జాని, తపాలా బంట్రోతు అబ్దుల్ ఖాదర్..." అన్నాను నేను.

ఖాదర్ అనగానే షా ముఖం విప్పారింది. జగద్విఖ్యాతమైన ఆయన పరిహాస ధోరణి ఒక్కసారి కళ్లల్లో కనిపించింది.

ఆతురున అన్నాడు "చూడండి, అతనితో ఏముందండి వింత?"

"అతన్ని చూస్తేగాని తెలీదు."

"అయితే ఆలస్యం చెయ్యకండి. ఏ ఊరికి వెళ్లినా, ఏదో ఒక్క వస్తువునే చూడటం నా కలవాటు. ఆగ్రాలో తాజ్‌మహల్, కలకత్తాలో మర్రిచెట్టు, ఢిల్లీలో తుప్పుపట్టని ఉక్కుతోచేసిన పృథ్వీరాజు కీర్తిస్తంభం, మదరాసులో సముద్రతీరం, అహమ్మదాబాదులో సబర్మతీ ఆశ్రమం, బొంబాయిలో మలబార్‌హిల్, మధురలో తిరుమల నాయకుని మహలులోని ఆ డోము, ఈ ఊళ్లో తపాలా బంట్రోతు అబ్దుల్ ఖా కాబోలు—" అన్నాడు షా.

"చిత్తం" అన్నాను.

ఆ తరవాత మే మిద్దరం ఖాదర్ ఇంటికి వెళ్ల మెడికల్ సర్టిఫికెట్టు దాఖలుచేసి రెండు నెలల మీద అబ్దుల్ ఖాదర్ ఏదో గ్రామానికి వెళ్లి తెలిసింది. ఆశాభంగం చెందాను నేను. ఇక షా చెప్పనవసరమే లేదు. పాపం, ఎంతో నిరుత్సాహపడి మరో ఊరికి బయలుదేరాడు, ఆలస్యం చెయ్యక

ఖాదరుని గురించి వ్రాయడం అంత సులభం స్వానుభవం మినహాయిస్తే, ఒకరివల్ల వినిగాని, కాలు చదివిగాని వ్రాయడానికి వీలుకాదు, గ అందచందాలనూ కన్నుల నాసనూ మాటలను గ్రహించడం వీలవుతుందా?

ఎన్నో ఏళ్లనుంచీ అబ్దుల్ ఖాదరు ఈ గ్రా తపాలా బంట్రోతుగా ఉంటున్నాడు. ఖాదరంటే చాల మందికి గుర్తుకు వచ్చేది అతని ఉత్తరాల తపాలా బంట్రోతంటే ఖాదరుసాయబే. మ పెండెల్లాంటి మీసం, జలపాతంలా కనిపించే నవ్వుతున్నట్టుగా ఉండే పళ్లు, వీరరంగు చొక్కా గుడ్డ తలపాగా—ఇవే స్ఫురణకు వస్తాయి. చెప్పాలంటే, తపాలా బంట్రోతుగా కాకుండా విధంగా ఖాదరును గురించి ఊహించడం కష్టమే. ఎందుకంటే తపాలా బంట్రోతుగా ఊళ్లో పుట్టాడు. ఎప్పుడూ ముప్ఫయి అం వాడిలా కనిపిస్తాడు.

సాయంకాలం ఆరూ, ఆరున్నరకు ఊ బట్వాడా ఆరంభిస్తాడు. వీధి మలుపు తిర మరో సూర్యుడు ఉదయించినట్టు అనుకు గ్రామస్థులు. వాళ్లలో కొందరితో అతడు మా విధం చూడండి:

తమిళ మూలం: ('మున్షి')



...తాలూకా కచ్చేరి సుబ్బయ్య "ఏం ఖాదరూ?" అంటూ పలకరిస్తాడు.

పోస్టాఫీసునుంచి బయలుదేరేటప్పుడే ఎవరెవరికి ఉత్తరాలు వచ్చాయో వల్లెవేసుకుంటాడు. సుబ్బయ్యకు ఉత్తరం రాలేదని ఖాదరుకు తెలుసు. అయినా ఒక్కసారి ఉత్తరాల కట్టను చూసినట్టుగా నటించి, "ఇవాళ మీకేమీ రాలేద్సార్, రేపు చూద్దాం మీ అదృష్టం" అనేవాడు.

జోస్యులు: ఏం సాయుబూ, ఉత్తరాలేమైనా?......

ఖాదర్: అదేదో మీరే చూసి చెప్పరాదూ.

జోస్యులు: డబ్బులేకుండా నే నెవ్వరికీ జోస్యం చెప్పనని నీకు తెలుసుగా.

ఇది రోజువారీ పాఠం. రేపూ ఇదే వరస. అయినా ఇలా మాట్లాడుకోవడంలో ఇద్దరికీ విసుగు లేదు.

ఖాదర్: మీకేమీ లేవండి.

జోస్యులు: అదీ మన మంచికే. బయలుదేరేటప్పుడు శకునం సరిగా కాలేదు. ఇవాళ ఏం వినవలసి వస్తుందో అని భయపడ్డా.

ఖాదరు: ఉత్తరం రాకపోవడం మంచిదే అయిందన్న మాట.

బడి పంతులు: ఏం నాయనా, అబ్దుల్, నావల్ల నీకేమీ ఇబ్బంది కలగడం లేదు గదా?

ఖాదరు: ఎంతమాట, ఎంతమాట! మూడు జాబులు వచ్చాయండి మీకు.... ఈ రాత ఎవరిదండి? మీ దొరసానిపిల్ల రాత కాదండీ ఇది? కాని 'యస్' ఇలా రాయరే ఆయన!

బడిపంతులు: అవును, కొత్తరాతగానే ఉంది. కవరు విప్పితేగాని తెలీదు.


గోపాలరావు: ఏం ఖాదరూ, మామీద దయలేదు నీకు.

ఖాదరు: ఏమిటండోయ్, అలా అనేశారు ఒక్కసారిగా.

గోపాలరావు: లేకపోతే ఏమిటయ్యా ఒక్క ఉత్తరం ముక్కయినా ఇవ్వవు.

ఖాదరు: ఇంకా ఏమిటో చెపుతారనుకున్నా నేను ... అది సరే కానీండి, ఉత్తరాలు తప్ప మరేం లేదు టండీ పోస్టుమాన్‌తో మాట్లాడడానికి. వాడూ ఒక మనిషేగదా, వాడి పిల్లాజెల్లా ఎలా ఉన్నారో అడగాలని తోచదు?...

గోపాలరావు: ఆఁ, ఆఁ ... పిల్లాజెల్లానా ... చెప్పావుకానే




...ఆడపిల్లా, మగ పిల్లవాడా?

ఖాదరు: ఇప్పుడేం లేదనుకోండి. మీరు ఆశీర్వదించిన తర్వాత పుట్టకుండా ఉంటారా?

డా. మీనన్: హలో, పోస్టుమేన్, నాకో రెజిస్టరు ఉత్తరం రావాలి. ఇంకా రాలేదే మరి?

ఖాదరు: ఇప్పుడేం వద్దండి. ఇంకా ఒక పదిరోజులు పోనివ్వండి.

మీనన్: ( కోపంలో ) ఏమిటయ్యా నువ్వనేది?

ఖాదరు: ( నిర్లక్ష్యంగా ) ఇప్పుడు వచ్చే రిజిష్టరు ఉత్తరాలన్నీ ఇన్‌కంటాక్సు ఆఫీసునుంచి వస్తున్న వండి.

మీనన్ ( నవ్వుతూ ) స్మార్ట్ ఫెలో....

పూజారి: ఏం సాయుబూ, ఉత్తరాది ఉత్తరాలు వచ్చాయా?

ఖాదరు: ఉత్తరాది, దక్షిణాది, ఏనాది, ఎరుకలది—అన్నీ వచ్చాయండి. మీకుమాత్రం సున్న.

పూజారి: కరవదినుంచి ఎన్నిదినాల్లో వస్తుంది ఉత్తరం?

ఖాదరు: ఏమిటండీ, దీపాలు పెట్టేవేళ దినాలు అంటున్నారు.

పూజారి: ఇదుగో నాకు కొంచెం చెముడు. కొంచెం గట్టిగా చెప్పు.

ఖాదరు: మీరు రిప్లయికార్డు వెయ్యండి. వాళ్ళు కనక రాస్తే, మూడే మూడు రోజుల్లో మీకు ఉత్తరం వస్తుంది.

షాపుసాయుబు: క్యా అబ్దుల్, ఖల్ హెూనా?

ఖాదరు: నై మహరాజ్.

షాపు: క్యా రోజ్ రోజ్ నై బోల్తా.

ఖాదరు: క్యా కర్తా మహరాజ్, వాళ్ళు వెయ్యరునై, మనం దేతానై.

ఒకరోజు మేము వీధి అరుగుమీద లోకాభిరామాయణం ముచ్చటించుకుంటున్నాం. నే నొక మూల కూర్చుని, తల వంచుకుని వ్రాసుకుంటున్నాను. అంతలో ప్రత్యక్షమయ్యాడు ఖాదరు, ఉత్తరాల సంచీతో. నవ్వుతూ మెట్లమీద కూర్చుని, తమలపాకులకోసం

[ఆనందవికటన్ అనే ప్రసిద్ధ తమిళ పత్రిక 1934 లో జరిపిన కథల పోటీలో ఈ కథకు బహుమతి లభించింది. అందులోనే అచ్చుపడింది తొలిసారిగా. ఆ తర్వాత పొన్ మణల్ (బంగారపు ఇసుక) అనే కథానికా సంపుటంలో చోటు చేసుకుంది. శ్రీ 'మున్ని' సుప్రసిద్ధుడైన కథా రచయిత. సుమారు పాతికేళ్లనుంచి కథలు వ్రాస్తున్నారు. వీరి కథలు కల్కి, ఆనందవికటన్, కలైమగల్, దినమణికదిర్ మొదలైన పత్రికలలో ప్రచురితములై తమిళ పాఠకులకు పరిచితములైనవే.]

చెయ్యి చాచాడు. అరుగుమీద కూర్చోమన్నాం మేము. "మరేంలేదు సార్, ఇక్కడ కూర్చుంటే మనుషుల్ని చూడవచ్చు. వాళ్లకు ఉత్తరాలూ ఇవ్వవచ్చు. అందువల్ల పనికి పనీ, జరుగుతుంది. కాలక్షేపానికి కాలక్షేపము అవుతుంది."

మావంటి వాళ్లతో మాట్లాడే అబ్దుల్ ఖాదరు తన జీవితభారం సగం తగ్గించుకుంటాడు. ఆ రోజు కూడా అలవాటు ప్రకారం, ఆ మాటా ఈ మాటా మాట్లాడి, రత్నం మొదలియారుని చూస్తూ "ఏమండి, పెళ్లి ఇంకా రెండు రోజులేగా ఉంది? మీ రంగవేలు మొదలియారింకా రాలేదే మరి?" అడిగాడు. రంగవేలు మొదలియారు ఒక గంటక్రితం వచ్చాడు. స్తంభం చాటున కూర్చున్నాడు. మేము జవాబు చెప్పేంతలోపల, తాను వచ్చినట్టు చెప్పవద్దని సైగ చేశాడు. అంతలో అబ్దుల్ "ఆయనుంటే బలే మజాగా ఉంటుందండి. ఎప్పుడూ నవ్వుతూ ఉంటాడు. తమాషాగా మాట్లాడతాడు. తోడు నీడగా ఉంటాడు." అన్నాడు. కాని మమ్మల్ని చూచి ఎందుకో సందేహించాడు ఖాదరు. స్తంభం వైపు చూశాడు. మాకు నవ్వాగింది కాదు. 'నన్ను ఏడిపించాలనేగా నీ ఉద్దేశం. వీడు మనల్ని తిడుతూ మాట్లాడుతాడేమో విందా మనుకున్నారు. అంతేగా...నే నెందుకు సార్ మిమ్మల్ని తిడతాను? అయన్ని చూడండి ( నావైపు తిరిగి ) తలవంచుకునే లోలోపల నవ్వుకుంటున్నారు. తపాలా బంట్రోతుకు ఎందుకీ చొల్లు కబుర్లు అనుకుం

టున్నారేమో. ఇదంతా కలిపి ఒక కథగా రాసినా రాయ వచ్చు మీరు... ఇక నే వెళ్లి వస్తాను సార్'' అంటూ లేచాడు ఖాదరు. ఆశ్చర్యం. ఖాదరన్నట్టుగానే అప్పుడు నేను ఆ సంగతే ఆలోచిస్తున్నాను. స్వానుభవంవల్ల అతని కీ విషయం తెలిసి ఉంటుంది.

"అది సరే, ఇంతకూ కథ ఏమిటి?'' అని అడుగు తున్నారా? నిజానికి మన మింకా పల్లవి లోనే ఉన్నాం. మీకు మాత్రం తెలీదూ, కథానికా ప్రక్రియలో ఇది ఆధునిక విధానం. ఇక కథ వినండి.

ఒకసారి అబ్దుల్ ఖాదరు ఒక నెల సెలవు పెట్టాడు. అతని స్థానంలో వేలుసామి పిళ్లై అనే అతణ్ణి వేశారు. అతడు పనిలో చేరిన మొదటి రోజున 5—15 కి ఉత్తరాలు తీసుకు వచ్చాడు. "ఇదేమిటయ్యా, ఇంత తొందరగా వచ్చావు?'' అన్నాను. ఆలస్యమైనందుకు నేను ఎగతాళి చేస్తున్నాననుకుని "ఈ బీటు నాకు కొత్త సార్. రెండు రోజులు ఓపిక పట్టండి'' అన్నాడు.


అయిదు గంటలకు ఇవ్వవలసిన ఉత్తరాలను 6-30కి ఇస్తున్న అబ్దుల్ ఖాదరంటే నాకు మహాకోపం వచ్చింది. ఇన్నేళ్ళుగా నేనీసంగతి పట్టించుకోనందుకు నామీద నాకే కోపం వచ్చింది. చివరి కా కోపం ఖాదరుమీదికి మళ్లింది. రెండుమూడు చోట్ల కనుక్కోగా, ఖాదరు వృథాగా ఆలస్యం చేస్తున్నాడనీ, తమ అశ్రద్ధవల్లనూ అతనిమీది అభిమానం వల్లనూ గ్రామస్థు లీ విషయం పట్టించుకోవడం లేదనీ తేలింది. పౌరవిధులంటే నా కెంతో విశ్వాసం. ఇది మా గ్రామంలో అంతా అనుకునే మాటే. మా వీధిలో ఒక ఎలుక కనక చచ్చిపడి ఉంటే, నే నెక్కడ హెల్తు ఆఫీసరుగారికి ఫిర్యాదు చేస్తానో అని భయపడి, మునిసిపల్ అధికారులే త్వరత్వరగా చర్య తీసుకుంటారు. అటువంటి నేను ఖాదరుని ఊరికే విడిచి పెడతానా? అతగాణ్ణి గట్టిగా మందలించాలనుకున్నా. ఆ తరవాత కనక అతడు దారికి రాకపోతే, పై అధికారులకు ఫిర్యాదు చెయ్యాలనుకున్నా. ఈ వేడి చల్లారక ముందే, ఫిర్యాదు నమూనా ఒకటి తయారు చెయ్యాలనుకున్నా. అలాగే చేశాను.

సెలవునుంచి తిరిగి వచ్చాడు ఖాదరు. మళ్లీ పనిలో చేరాడు. నేను వీధివాకిట్లో నుంచున్నాను. అయిదయింది. తపాలా బంట్రోతు జాడ ఎక్కడా కనిపించ లేదు. 5—30, 6, 6—10, పది ఇళ్ల తరవాత కనిపించాడు ఖాదరు. అతని గడ్డం చూశానో లేదో, నా మనసు మెలమెల్లగా మెత్తబడసాగింది. అయినా ఇంగ్లీషులో కోపం మాటలు రెండు మననం చేసుకుంటూ గుండె రాయి చేసుకున్నాను. ఖాదరు మా ఇంటికి వచ్చేటప్పటికి ఆరున్నర అయింది. ఉత్తరాల కట్ట చూస్తున్నట్టుగా నటించి, నవ్వుతూ "మీకు లేనట్లే'' అన్నాడు.

"ఎందుకింత ఆలస్యం?'' అన్నాను కనుబొమలు పెద్దవిచేస్తూ.

"మామూలు ప్రకారమే వచ్చాను'' అన్నాడు ఖాదరు.

మధ్యలో కొంచెం మెత్తబడిన నా మనస్సు మళ్లీ నిప్పులు కక్కింది. "నీ కిది మామూలే అనుకో. కాని నీతోటివాళ్లు పని ముగించుకొని ఇళ్లకుచేరేశ్శైమిది... ఒక నెలగా అయిదు కొట్టేసరికల్లా నాకు ఉత్తరాలు వచ్చిపడుతున్నాయి.'' అన్నాను.



ఆరిన గొంతుకలు

ఫోటో—జి. శంకరరావు (సికిందరాబాదు)

"వాళ్లంతేనండి. గబగబా బట్వాడాచేసి ఇళ్లు చేరుకుంటారు, లాయం చేరుకునే జట్కా గుర్రంలా.'' అన్నాడు నిర్లక్ష్యంగా. పైగా వాళ్లేదో తప్పు చేస్తున్నట్టు అతని భావం.

"నువ్వూ వాళ్లలా ఎందుకు చెయ్యరాదు'' అడిగాను మాటిగా.

"చెయ్యచ్చు. కాని నా కది నచ్చదండి. పైగా...'' అంటూ మాట సాగదీయడం మొదలు పెట్టాడు. దానికితోడు నిర్లక్ష్యాన్ని సూచించే నవ్వు.

నాకు కోపం వచ్చిన మాట నిజమే. కాని జాలివేసింది. అయినా అన్నాను. "నచ్చక పోవడమేమిటి? ఒళ్లు వంచి చెయ్యాలి గాని. లేకపోతే ఈ సంగతి పై అధికారులకు రిపోర్టు చెయ్యాల్సి వస్తుంది.'' పాఠం ఒప్పచెప్పినట్టు నే ననుకున్న రెండు మాటలూ అనేశాను. అన్నానే కాని, నా మనస్సు బాధ పడింది. మళ్లీ రాయి చేసుకున్నా మనస్సుని. "నలుగురు కనక ఇలా రాసేస్తే, ఇంకో ఊరికి నిన్ను బదిలీ చేసేస్తారు.'' కొంచెం భయపెట్టాను.

ఖాదరు తల గోక్కుంటూ "అదీ మంచిదేలెండి. పుట్టి పెరిగిన ఊరిది. అందువల్ల అందరూ 'అబ్దుల్ ఇదేవిటి, అదేమిటి?' అని అడుగుతూ ఉంటారు. వాళ్లకు బదులుచెప్పకుండా ఉండటం మంచిదంటారా? ఇలా నన్ను నిలబెట్టి మాటల్లోకి దింపుతుంటే నన్నేం చెయ్యమంటారు చెప్పండి? ఇప్పుడు మీ మటుకు మీరు ఇన్ని ప్రశ్నలు వేశారా? ఇన్ని మాటలు చెప్పారా? మీరు మాట్లాడుతూ ఉంటే, దులపరించుకుని పొమ్మంటారా నన్ను? మీకు బదులు చెప్పివెళ్లడం మర్యాద లక్షణం. అదీగాక, ఏం వచ్చిందండీ తొందర ఉత్తరానికి? అదేమన్నా ఐస్‌క్రీమా, మల్లెపువ్వా కరిగిపోతుందనో వాడిపోతుందనో భయపడడానికి?... ఏమండోయ్, మొన్న మధురలో మీ అన్నగారిని చూశానండి. చాలాసేపు ఆ మాటా ఈ మాటా మాట్లాడుకున్నాం. రెండుమూడు నెలలయిందట మీ వద్దనుంచి ఉత్తరం ముక్కవచ్చి. ఆయనిప్పుడుకొంచెం లావెక్కారు....ఇంక వెళ్లివస్తానండి....'' నవ్వుతూ ఎదురు వరసలో ఉన్న వకీలు గోపాలయ్యరు ఇంటికి బయలుదేరాడు, ఉత్తరాలేమీ రాలేదని చెప్పడానికి. ఆ నవ్వులో కల్లకపటాలుగానీ చీకు చింతలుగానీ లేవు.

ఖాదరంటే నాలో గూడుకట్టుకున్న కోపమంతా ఎగిరిపోయింది. నేను వ్రాసిన ఫిర్యాదు నమూనాను ముక్కలు ముక్కలుగా చింపి, మురుగు కాలవలోవేశాను. "నాకు రావలసిన ఉత్తరాలు రేపు పొద్దున వచ్చినా పరవాలేదు. అబ్దుల్ ఖాదరే తీసుకురావాలి ఉత్తరాలు.'' అనుకున్నాను. "మీ రచనలు మాకు అక్కర్లేదు'' అంటూ పత్రికా సంపాదకులువ్రాసే ఉత్తరాలు నేటి సాయంకాలం చేరితే యేం, రేపు పొద్దున చేరితే మాత్రం యేం? ★

తెలుగుసేత:

చల్లా రాధాకృష్ణ శర్మ